# హైదరాబాద్ ! ఓ ! హైదరాబాద్ !

(దీర్ఘ కవిత)



సబ్బని లక్ష్మీనారాయణ

# హైదరాబాద్! ఓ! హైదరాబాద్!

(దీర్ఘ కవిత)

## సబ్బని లక్ష్మీనారాయణ



తెలంగాణ సాహిత్యవేదిక కరీంనగర్ జిల్లా

2010

# HYDERABAD! OH! HYDERABAD!

**(Long Poem)**

**Sabbani Laxminarayana**

6-6-302, Sainagar,

KARIMNAGAR - 505 001.

ln_sabbani2003@yahoo.com.

Mobile: 9247270941

Website : www.laxminarayanasabbani.com

**First Edition : Dec- 2010.**

**Price : Rs. 40/-**

**Title Design: Harish**

**For Copies :**

**Smt. Sabbani Sharada.**

**6-6-302, Sainagar,**

**Karimnagar - 505 001.**

**Ph : 0878-2230339.**

*****

*****

**Composed & Printed at :**

**Ushasri Graphics,**

**Sainagar,**

**KARIMNAGAR.**

**Cell : 9290435085**

# "జాగ్తేరహో"

................. రావాలి. ఇంకా ఇంకా రావాలి. హైదర్-ఏ-ఆబాద్ మీద కవిత్వం రావాలి. వేయి సంవత్సరాల వైభవోజ్వల నగర చరిత్ర మీద, ఆ పురాగాథ మీద, ప్రత్యేకించి అరవై సంవత్సరాల దుఃఖభరిత విషాద గాథ మీద, పరాయీకరణకు గురైన విధ్వంస నగరం మీద పదుల సంఖ్యలో కవిత్వాలు రావాలి. ఎడతెగని దుఃఖం మీద ఎడతెగని కవిత్వం రావాలి. మన గాయాలను మనమే గానం చేయటమే గాక ఆయా గాయాల పరిష్కార ఆవిష్కరణల్ని కూడా కవిత్వం కనిపెట్టాలి. ఇటువంటి ఈ జిమ్మేదారిని నిభాయించిన భాయిసాబ్ సబ్బని లక్ష్మీనారాయణకు ఈ శుభసందర్భంలో బహుత్ బహుత్ ముబారక్‌లు. దిల్‌సే ఔర్ జాన్ సే.

నయా వలస పాలకుల దృష్టిలో నగరం వయస్సు నాలుగు వందలపై కొన్ని చిల్లర సంవత్సరాలు కావొచ్చు గాని ఆ మాయమాటలను హర్గీజ్ మనం ఒప్పుకోవద్దు. చార్మినార్ నిర్మించి జన్మించి నాలుగు వందల ఏండ్లు నిజమే గాని అంతకు పూర్వం ఈ పట్నానికి తనదైన ఉనికి, చిరునామా, విలాసం, పత్తా, ఐడెంటిటీ అండ్ ఎక్జిస్‌టెన్స్ ఏమీ లేనేలేదా? బహుపరాగ్ జాగ్తేరహో! ప్రజలను దోచుకునే వారు ప్రజల చరిత్రను కూడా దోచుకోవటమో లేక దాచిపెట్టి దారి తప్పించే ప్రయత్నాలో చేస్తూ ఉంటారు. కాకతీయుల కాలం నాటికే, అప్పటికింకా గోల్‌కొండగా పేరు మారకముందే, గొల్లకొండగా చెలామణీలో ఉన్న ఆ కొండ మీద ఒక "అనామిక" బహుజన యాదవరాణి మట్టికోటను కట్టిన చరిత్రను మరువకపోతే, విభిన్న జాతుల జనాలు, జనవాసాలు ఆ మట్టికోట ఆధారంగానే ఆ చుట్టుపక్కల పరిసరాలలో విస్తరించినవన్న సత్యాన్ని గుర్తించితే, ఆ మతలబులు కైఫేయత్తుల తఫ్సీళ్ల నన్నింటినీ హిసాబ్ కీ కితాబ్‌లోకి సరిగ్గా ఎక్కిస్తే ఈ పట్నం వయస్సు పది వందల వసంతాల వయస్సు కాదా? కావున అసల్‌సిసల్ అవ్వల్ దర్జా పట్నం పురజనులు మరియు తెలంగాణా జాతి జనులు ఏతావాతా తెలుసుకోవలసిన, గమనించదగిన అంశం ఏమనగా చార్ సౌ సాల్ పురానా షహర్ అన్నమాటను పెడచెవిన పెట్టి వేయి సంవత్సరాల వైభవోజ్వల నగర సంకీర్తనకు శ్రీకారం చుట్టాలి. తన కవిత్వంలో సోదరుడు సబ్బని లక్ష్మీనారాయణ చేసిన పని కూడా సరిగ్గా ఇదే. అందుకే ఆయనకు తెలంగాణ తరఫ్‌దార్‌గా నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

"తుమ్ హజార్ సాల్ జియో మేరే దోస్త్
హర్ సాల్ కో ఆయే దిన్ హజార్ బార్"

..........................................

ప్రతి అందమైన సుందర నగరం తనను కొల్లగొట్టే వాడికోసం నిరీక్షిస్తూ ఉంటుందనేది పురాతన పర్షియా సామెత. రాజ్యం వీరభోజ్యం అన్న సిద్ధాంతం చెలామణీలో వున్న ప్రాచీన, మధ్య యుగాల కాలాల్లో పాపులైన పాలకులు డయసరస్, అలెగ్జాండర్, జూలియస్ సీజర్, మహమ్మద్ గజిని, తామర్లేన్, నాదిర్షా, అహమ్మద్ షా అబ్దాలీలు తమ రక్తసిక్త దిగ్విజయ దండయాత్రల్ని చేసే రోజులలో ఆ సామెతకు అర్థం, విలువ వుంటే ఉండొచ్చు గాని ఈ ఆధునిక ప్రజాస్వామ్య యుగాన ఈ నగర విధ్వంసం నగర దోపిడి ఎట్లా జరిగింది? ఎందుకు జరిగింది? ఎవరి వల్ల జరిగింది? ఇవి దాచేస్తే దాగని ప్రశ్నలు. ఈ సందిగ్ధ సందర్భాన ఇవి జవాబులు లేని శేషప్రశ్నలు కావు. సందేహాస్పదులెవరైనా తెలంగాణా లోని మారుమూల పల్లెలను దర్శించి అక్కడ అవ్వం, దువ్వం, సువ్వం చదివే ఏ ఇస్కూలు పోరగాణ్ణి అడిగినా వర్తమాన పొలిటికల్ ఎకానమీ థియరీలను గోరటి వెంకన్న పాటల రూపంలో భోదిస్తరు. ఇప్పుడు తెలంగాణలో పల్లెలు మేల్కొంటున్నయ్. పల్లెలు ఆత్మగౌరవ పతాకాల్లా రెపరెపలాడుతున్నయ్. "జబ్ ఖేత్ జాగ్ ఉటే" కిషన్ చందర్ నవల మళ్లీ ఈ నేల మీద పునరావృత్తమవుతుంది.

ఆ పరంపరలో ఒక భాగమే మన "సబ్బని" కవిత్వం. జయహో లక్ష్మీనారాయణా!

జాతీయోద్యమంలో జరిగిన పొరపాట్లు తెలంగాణ విముక్తి అనంతరం పునరావృత్తం కారాదు. అఖండ భారత్‌ను రెండుగా చీల్చి స్వాతంత్ర్యం అనగానే "మహాప్రసాదం ప్రభో" అని ఒప్పుకున్నం గాని జరిగిన విధ్వంసానికి తరలింపబడిన సంపదకు నష్ట పరిహారాన్ని అడగలేదు. సాగించిన వలసవాద పీడనకు క్షమాపణలైనా కోరలేదు. ఎంత వెన్నెముక లేని జాతి మనది? ఇంత గరం, నరం, భేషరంగా ఎందుకు మారాం? (బాల గంగాధర తిలక్ నుండి భగత్‌సింగ్ కాలం దాకా గరం, గాంధీ నెహ్రూల కాలంలో నరం, ఈ గ్లోబలైజేషన్ కాలంలో భేషరం)

వీర తెలంగాణ వేరు తెలంగాణా ఐనాక అట్లా ఉండొద్దు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపి, దున్నేవాడికే భూమి నినాదాన్ని దేశానికి కానుకగా ఇచ్చి పీడిత ప్రజలందరికీ దీప స్తంభంగా నిలిచిన మనం, నిన్నగాక మొన్న ప్రపంచబ్యాంకు సంస్కరణలకు తెలంగాణాను ప్రయోగశాలగా మార్చే ప్రయత్నాలను ప్రతిఘటించి పాలక పాపిని అమావాస్య చంద్రునిగా మార్చిన మనం ఇప్పుడు ఈ కొల్లగొట్టబడిన తెలంగాణను, ఉన్నదున్నట్టుగా ఉత్త తెలంగాణాను ఎట్ల ఒప్పుకుంటం? జాతీయోద్యమంలో జరిగిన పొరపాట్లు విముక్త తెలంగాణాలో మళ్లీ పునరావృత్తం కావాల్సిందేనా? అరవై సంవత్సరాల సీమాంధ్ర అంతర్గత వలస వాదుల పరిపాలనలో హైద్రాబాద్‌తో సహా "యావత్ తెలంగాణా ఎట్లా పీడనకు, దోపిడీకి గురైందో ఈ కవిత్వంలో 'లక్ష్మీనారాయణుడు' జాబితాలు,

చిట్టాలతో సహా వివరంగా ఏకరువు పెట్టినాక కూడా రాబోయే నూతన తెలంగాణ నష్ట పరిహారాలు, జరిమానాలు, క్షమాపణలు లేకుండా వనరులను కోల్పోయిన, కొల్లగొట్టబడిన తెలంగాణాను ఎట్ల స్వీకరిస్తుంది. హర్గిజ్, అట్ల కానే కాదు. కాకూడదు కూడ. హిట్లర్ కాలంలో నాజీల దురాగతాలపై న్యూసెంబర్గ్‌లో ప్రత్యేక న్యాయ విచారణలు జరిపి శిక్షలు, జుర్మానాలు, ఆస్తిపాస్తులు జప్తు చేసినట్లే తెలంగాణాను దోపిడీ చేసిన వారిని "ప్రత్యేక ఆర్థిక నేరాల కోర్టులలో" విచారణలు జరిపి నేరస్తుల నుండి నష్టపరిహారాలు, జరిమానాలు వసూలు చేసి అవసరమనుకుంటే వారి అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలి. ఆ రకంగా పోగైన సంపదతో తెలంగాణా పునర్నిర్మాణం జరగాలి. జరగబోయే ఆ కార్యాచరణకు ఒక preamble గా ఈ సబ్బని Poetry దోహదపడుతుంది. వాస్తవానికి ఈ కవిత్వం ఒక ground preparation.

Between the lines లో ఈ కవిత్వం ఒక

Undeclared Manifesto. So.................

బదాయీ హో భాయి లక్ష్మీనారాయణ్!

............................................

...............

"బండ, పట్నంలో శాలిబండ

పేరైనా గోలుకొండ"

ఇది అరవైెల్ల వచ్చిన ఉత్త సీన్మా పాట గాదు. ఆ పాట వెనుక ఒక అర్థం ఉందని అర్థం కాని వారికి మనం ఎట్లా అర్థం చేయించగలం? వందల ఏండ్ల క్రితం అసఫ్–జాహీ పరిపాలనా కాలంలో ముఖ్యంగా చందూలాల్ పేష్కారుగా తర్వాత్తర్వాత దివాన్‌గా ఉన్నకాలంలో, తదుపరి మహారాజా కిషన్ పర్షాద్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో వారి ఆవాస నివాసాలన్నింటికీ కేంద్రం శాలీబండ. ఇక దాని కుడిఎడమల విస్తరించిన హరీబౌలీ, గౌలీపుర, లాల్‌దర్వాజా, అలీ–ఏ–ఆబాద్ మొహల్లాలు. మంత్రులు మెదలు ఉన్నతోద్యోగులు, పుర ప్రముఖులందరూ ఆ చుట్టుపట్ల హవేలీలు, ముంజిల్‌లు, దేవిడీలు, బాడాలు, వాడలు కట్టుకుని జీవన జాతరలు అను దునియాకా మేల్గాలు కొనసాగించినారు. వాటన్నింటికీ సాక్ష్యం నేడు కూడా శాలిబండాలో రాయరాయన్ దేవిడీపై ఉన్న "గడియాల్". గడియాల్ అంటే ఆంధ్రులు చాలా శానతనంతో చెప్పుకునే 'గంటస్తంభం' అన్న మాట.

సీమాంధ్రుల ఆక్రమణ తర్వాత నగర నడ్డిబొడ్డు సాంస్కృతిక కేంద్రాలుగా బంజారా హిల్స్, జూబ్లీహిల్స్ మరియు వాటి కుక్కమూతి పిందెలుగా అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలీపురాలు, హైటెక్కుల సిటీలు వచ్చినాయి గాని ''ఆంధ్ర మహమ్మద్

గజినీలు, రాయలసీమ మహమ్మద్ గోరీలు" రాక పూర్వం ఆసఫ్‌జాహీల కాలంలో ఫలక్-ఏ-నుమా చలువ పందిరి నీడ క్రింద సాంస్కృతిక పరిపాలక కేంద్రంగా, కాణాచిగా నిలబడింది గతంలో ఘనత వహించిన మన శాలిబండనే కదా!

ఆ బంగారు దినాలలో హైద్రాబాద్ అత్రాఫ్‌బల్దా పల్లెల నుండి జానపదులు ఎడ్లబండ్ల మీద ఆహారధాన్యాలను, శాఖపాకాలకవసరమైన కూరగాయలను, తీరున్నొక్క తీపితీపి పండ్లు ఫలాలను వేసుకుని, రాత్రుల్లు వెన్నెలబాటల మీద బండిచక్రాల కిర్రుకిర్రు చప్పుళ్లతో, పైరుపచ్చని పంట పొలాల మీద నుండి వీచే పిల్లగాలుల పరవశత్వంలో, పట్నానికి చేరువ అవుతున్నామన్న సంతోషంతో "బండ పట్నంలో శాలిబండ, పేరున్నా, గోలుకొండా" అని లల్లాయి పదాలు పాడుకుంటే, వారసత్వ సంపదగా మారిన ఆ పాట అరవై దశకంలో సీన్మాపాటగా పుట్టి మన శాలిబండను హైలైట్‌గా నిలబెట్టింది. ఏనుగుల వీరాసామయ్య రాసిన "కాశీయాత్రా చరిత్ర" గ్రంథంలో "శాలిబండ పురము" ప్రసక్తి ఉంది.

మరి అట్లా ఒకప్పుడు ఘనత వహించిన శాలిబండ ఇప్పుడు తెరవెనక్కి ఎందుకు వెళ్లిపోయింది? బేనామ్ షహర్ గ, బద్నాం షహర్ గ, గుమ్నాం షహర్ గ ఎందుకు మారింది? ఎవరి పాప ఫలమిది? అదిగో సరిగ్గా అటువంటి వేదనలు, రోదనల నుండే మన 'సబ్బని' కవిత్వం మొగ్గ తొడిగింది. మీకు ఏడవడానికి ఇంకా ఓపిక ఉంటే, మీ కండ్లల్లో ఇంకా కొన్ని కన్నీటి చుక్కలు మిగిలి ఉంటే ఈ సబ్బని కవిత్వంలోకి వెళ్ళి ఆ గల్లీలల్ల, ఆ మొహల్లాలల్ల, ఆ వాడలు, బాడలల్ల ఒంటరి బాటసారిలా సంచరిస్తూ, సంచరిస్తూ తనివితీరా మనసారా ఏడ్వండి. అయితే ఏడ్చిన కండ్లను తూడ్చిన చేతులతోనే పిడికిళ్ళను గట్టిగా బిగించి తెలంగాణా కోసం ప్రతిన బూనండి. నుదుటికి కఫన్ కట్టి ముందుకు కదలండి.

జుకానే వాలా హైతో సారీ
దునియా భీ జుక్తీ హై

అరవై ఏండ్ల సుదీర్ఘ దుఃఖానికి 'సబ్బని' సుదీర్ఘ కవితే ఒక సమాధానం. ఒక రవ్వంత ఓదార్పు. అయితే అక్కడే ఆగిపోకుండా చదువరులను ఈ కవిత్వం కార్యోన్ముఖం గావిస్తే, ప్రత్యక్ష కార్యాచరణ వైపు మళ్లిస్తే సబ్బని లక్ష్మీనారాయణ కృషి సార్థకం అవుతుందని భావిస్తూ సోదరుడికి మరోసారి మనసారా శుభాకాంక్షలు తెలియజేస్తూ...

మీ

(signature)

**(లోకేశ్వర్ హైదరాబాదీ)**

# హైదరాబాద్! ఓ! హైదరాబాద్!

## (దీర్ఘ కవిత)

హైదరాబాద్! ఓ! హైదరాబాద్!
భాగమతికీ భాగ్యనగర్!
చార్ సౌ సాల్ కా సుందర్ షహర్
హైదరాబాద్! ఓ! హైదరాబాద్!
ఎవరు నిర్మించారమ్మా, నిను ఎపుడు నిర్మించారు?
చార్మినారు నీ గుండెలపై ఎగిసి నిలుచున్న
నిలువెత్తు సుందర హర్మ్యం
ఎవరు నిర్మించారమ్మా, ఎపుడు నిర్మించారు?
హుసేన్‌సాగర్ నీ నడుముకు
సుందర కాంతివంతమైన బంగారు ఒడ్డాణం
ఎవరు నిర్మించారమ్మా, ఎపుడు నిర్మించారు?
సుల్తాన్‌బజార్ నీ నాజూకు మెడపై
మెరిసే రవ్వల నక్లెస్ హారం
ఎవరు నిర్మించారమ్మా, ఎపుడు నిర్మించారు?
గోల్‌కొండ నీ నివాస రక్షణ దుర్గం
ఎవరు నిర్మించారమ్మా, ఎపుడు నిర్మించారు?
నీ ముఖ సౌందర్యం పై చెముక్కున మెరిసే
ముక్కుపుడక బిర్లామందిర్‌ను హుందాగా మోస్తున్న నౌబత్‌పహాడ్
ఎప్పటిదమ్మా, ఏనాటిది?
బాగోంకి సుందర్ షహర్ హైదరబాద్
నీ నగరం నడి మధ్యలో
కుప్ప బోసిన సౌందర్యాలు గుబాళించినట్లు
ఓ పక్క అసెంబ్లీ హాలు, జూబిలీ హాల్
బాల్ భవన్, చరిత్ర పురావస్తు మ్యూజియం,
పచ్చటి చెట్లతో, పచ్చిక మైదానాలతో,పూల గుచ్చాలతో శోభిల్లే
నీ పబ్లిక్ గార్డెన్స్, బాగేఆమ్‌లు
ఎవరు పెంచిపోషించారమ్మా, ఎపుడు నిర్మించారు?
నీ వనస్థలి పురం నేషనల్‌పార్క్‌లు,

ఒకనాటి నిజాం నవాబుల శిఖారి విన్యాసాల వనాలు
నీ జూబ్లీహిల్స్ లోటస్ పాండ్స్
మృగవని నేషనల్ పార్కులు,
ఎప్పటివీ ?   ఏనాటివీ ?
పాలనురుగుల్లాంటి , తేనె తీపిలాంటి మంచి నీళ్లు అందించే
నీ జలాశయాలు గండిపేట, ఉస్మాన్‌సాగర్లు
ఎవరు నిర్మించారమ్మా, ఎపుడు నిర్మించారు?
వెండి తళతళ్తో మెరిసే హుసేన్‌సాగర్ దాటితె వచ్చే
లష్కర్ సికింద్రబాద్, జింఖానా గ్రౌండ్స్, కంటోన్‌మెంట్
ఎవరు నిర్మించారమ్మా, ఎపుడు నిర్మించారు?
1857 తొలి స్వాతంత్ర్య సమరయోధుడు
కోఠీ బ్రిటిష్ రెసిడెన్సీపై తిరుగుబాటు చేసిన దేశభక్తుడు
తుర్రేబాజ్‌ఖాన్ స్మారకచిహ్నం
కోఠీబజార్‌లో ఎప్పటిదమ్మా ఏనాటిది?
నేటి కోటి ఉమెన్స్‌కాలేజ్ అప్పటి బ్రిటీష్‌ప్రతినిధి రాజప్రాసాదం కోఠీ రెసిడెన్సీ
జేమ్స్, అకిలీస్ కిర్క్ పాట్రిక్, ఖైరాతున్నిసాల ప్రేమచిహ్నంను
ఎవరు నిర్మించారమ్మా, ఎపుడు నిర్మించారు?
న్యాయానికి, ధర్మానికి ప్రతీక
గాంభీర్యంగా, ధృడంగా, సౌష్టవంగా
నిలువెత్తు విగ్రహంలా నిలుచున్న
నీ హైకోర్టు భవనాన్ని
ఎవరు నిర్మించారు, ఎపుడు నిర్మించారు?
ఆరోగ్యమే మహాభాగ్యమనే సూత్రాన్ని నిజం చేస్తూ
రోగులపాలిట వరంలా ఆరోగ్య ప్రదాయినిలా, ప్రేమమయిలా
అందర్నీ సేదదీర్చే నీ ఉస్మానియా ఆసుపత్రిని
ఎవరు నిర్మించారు, ఎపుడు నిర్మించారు?
నాటి హైదరాబాద్ నిజాం ఆర్థోపెడిక్స్
బీదా బిక్కి, రాజు పేదలనే భేదం లేకుండా అందర్నీ ఆదరించే
నేటి మేటి 'నిమ్స్' కు మూలాలు
ఎప్పుడు పడ్డాయమ్మ, ఎప్పుడు ఏర్పడ్డాయి?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1669**

* * *